

# నేషనల్ అమెరికా మిస్ విజేత హన్సిక నసపల్లి

సినిమా : మన తెలుగమ్మాయి హన్సిక నసనల్లి 'నేషనల్ అమెరికా మిస్' పోటీల్లో విజేతగా నిలిచారు. జూనియర్ టీన్ కేటగిరీల్లో జరిగిన ఈ పోటీల్లో అమెరికాలోని 50 స్టేట్స్ నుంచి 118 మంది పోటీ పడ్డారు. ఈ పోటీల్లో ఆమె నేషనల్ అమెరికన్ మిస్ జూ. టీన్ విజేతగా నిలిచారు. రెండు సంవత్సరాలుగా యూఎస్ఏ నేషనల్ లెవెల్ యాక్ట్రెస్ పోటీల్లో గెలిచారు. అకడమిక్ అచీవ్మెంట్ విన్నర్ అవార్డుని కూడా కైవసం చేసుకున్నారు. క్యాజువల్ వేర్ మోడల్ విన్నర్ కిరీటాన్ని కూడా సొంతం చేసుకున్నారు. అతి చిన్న వయసులోనే భరతనాట్యాన్ని నేర్చుకుని అరంగేట్రం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. మిస్ యూనివర్స్, మిస్ వరల్డ్ కిరీటాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా తన ప్రయాణాన్ని సాగిస్తున్నట్టు చెప్పు కొచ్చారు. హన్సిక స్వస్థలం వనపర్తి. తండ్రి శేఖర్. తల్లి ప్రశాంతిని ప్రముఖ భరత నాట్య కళాకారిణి, నటి. కన్నడ, తెలుగులో నటించి గుర్తింపు తెచ్చుకున్న ప్రమోదిని అక్క కూతురు హన్సిక.

# కల్యాణం .. కమనీయం

**వివాహబంధంలోకి చైతూ, శోభిత**
**అన్నపూర్ణ స్టూడియోస్ లో వైభవంగా పెళ్లి వేడుక**
**నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు**





సినిమా : అక్కినేని నాగచైతన్య బుధవారం శోభిత ధూళిపాలతో ఈరోజు ఏడడుగులు నడిచాడు. అన్నపూర్ణ స్టూడియోస్ లో అంగరంగ వైభవంగా జరిగిన ఈ పెళ్లికి సినీ ప్రముఖులు, అక్కినేని కుటుంబ సన్నిహితులు హాజరై వధూవరులను ఆశీ ర్వదించారు. పెళ్లికూతురిగా ఎంతో ట్రెడిషనల్ గా మహా లక్ష్మిలా వెలిగిపోయింది శోభిత. ఇక కింగ్ నాగార్జున అంద రికంటే ఆనందంగా కనిపించారు. కొత్త జంటతో నాగార్జున తీసుకున్న పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవు తున్నాయి.

అక్కినేని కుటుంబానికి టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఓ గుర్తింపు తెచ్చిన లెజెండరీ యాక్టర్ ఏఎన్ఆర్ గారి జ్ఞాపకార్థం అన్నపూర్ణ స్టూడియోస్ లో ఆయన విగ్రహాన్ని ఆవిష్క రించారు. ఎంతో సాంప్రదాయబద్ధంగా జరుగుతున్న ఈ పెళ్లికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బంగారు రంగు చీర, బ్రైడల్ ఆంటిక్ జ్యువెలరీని ధరించారు శోభిత. పంచ కట్టులో నాగచైతన్య ఆకర్షణీయంగా ఉన్నారు.



## బాలీవుడ్ కు పుష్ప విలన్..

# హీరోయిన్ ఈమె

సౌత్ నటీనటులకు బాలీవుడ్‌లో క్రేజ్ విపరీతంగా పెరి గిపోయింది. మేకర్స్ కూడా వారిని ఎంపిక చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'పుష్ప 2' విలన్ నటించిన ఫాహద్ ఫాజిల్ త్వరలోనే బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. 'యానిమల్' ఫేమ్ త్రిప్తి దిమ్రీ హీరోయిన్. బాలీవుడ్ ప్రేమకథలను మరో కోణంలో చూపించి ఎనలేని గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ఇంతియాజ్ అలీ. ఈ దర్శకుడితో కలిసి సినిమా చేయడానికి ఒప్పుకున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ మూవీకి సంబంధించి అన్ని చర్చలు పూర్తయ్యాయి. 2025 మొదట్లోనే దీనికి సంబం ధించిన ప్రీ ప్రొడక్షన్ ప్రారంభం కానుందని బాలీవుడ్‌లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇంతియాజ్ అలీ దర్శకత్వంలో తెరకెక్కిన 'లైలా మజ్ను' సినిమాతోనే దిమ్రీ హీరోయిన్‌గా పరి శ్రమంలో అడుగుపెట్టింది. ఆ తర్వాత పలు సినిమాల్లో తను హీరోయిన్‌గా నటించినా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన 'యానిమల్'లో చిన్న పాత్ర చేయడంతోనే తనకు బీ టౌన్‌లో విపరీతమైన పాపు లారిటీ దక్కింది.



## అప్పుడు కిస్సిక్ సాంగ్.. ఇప్పుడిది..



సినిమా : బాలీవుడ్ నటీ శ్రద్ధా కపూర్ ఓ భారీ ఆఫర్‌ని మిస్ చేసుకుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన లేటెస్ట్ మూవీ 'పుష్ప-2' స్పెషల్ సాంగ్ కోసం తొలుత శ్రద్ధా కపూర్‌ను సంప్రదించారు. భారీ రెమ్యున రేషన్ డిమాండ్ చేయడంతో ఆ స్థానంలో యంగ్ బ్యూటీ శ్రీలీలతో 'కిస్సిక్' సాంగ్ చేయించారు. ఇక ఈ పాటకు సాలిడ్ రెస్పాన్స్ దక్కింది. మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టును కూడా శ్రద్ధా వదులుకుందని తెలుస్తోంది. న్యాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాలో హీరోయిన్‌గా శ్రద్ధా కపూర్‌ని తీసుకోవాలని ఆమెను అప్రోచ్ అయ్యారట. కోట్ చేసిన రెమ్యునరేషన్‌తో నిర్మాతలు సైలెంట్‌గా వెనుదిరి గినట్లు సినీ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది.